కర్నూలు | నంద్యాల
వార్త
3 నవంబర్ , 2024 ఆదివారం పేజీలు 4

శ్రీశైలంలో ప్రారంభమైన..
కార్తికమాసోత్సవాలు..!





శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్02, ప్రభాతవార్త : అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో శనివారం నుండి కార్తికమాసోత్సవాలు ప్రారంభం అయ్యాయి. భక్తులకు వసతి,మంచినీటి సరఫరా, సౌకర్యవంతమైన దర్శనం, పారిశుధ్యం, సోమవారాలలో, లక్షదీపోత్సవం, పుష్కరిణి హరతి,కార్తికపౌర్ణమిరోజున జ్వాలతోరణోత్సవం, నధీహరతీ మొదలైన వాటికి సంబందించి పలు ఏర్పాట్లు చేయబడ్డాయి.భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు.కార్తికమాసంలో ప్రభుత్వ పెలవుదినాలు,కార్తిక సోమవారాలలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతుంది.భక్తులందరు సంతృప్తి కరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది.ఎక్కడ చూసిన ఓంకార నాధంతో అద్యాత్మికత ఉట్టిపడుతుంది.క్షేత్రంకు నలువైపుల భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది.శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన బాగ్యం కోరకు భక్తులు పెద్ద ఎత్తున శ్రీశైలంకు తరలివచ్చారు.భక్తులు వేకుజామునే పాతళ గంగమ్మ వద్ద పుణ్యస్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్ధలతో తమను చల్లగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు.క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు.

కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది.భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

సిబ్బందికి ప్రత్యేక విధులు: భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు,ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.

దర్శనం ఏర్పాట్లు: కాగా భక్తుల రద్దిని ధృష్టిలో పెట్టుకోని వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి.అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి.ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.అదే విధంగా రద్దిరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి. రెండు విడతలుగా రుద్రహోమం, మృత్యుంజయహోమం జరిపించబడుతున్నాయి.గర్భాలయ ఆర్జిత అభిషేకాలు,సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి.భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడింది.అదే విధంగా కార్తికమాసంలో మొత్తం 16 రోజులు (భక్తులరద్ది అధికంగా ఉండే రోజులు)శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించ బడింది. కాగా సాధరణ రోజులలో రోజుకు మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకములకు,శ్రీస్వామివారి స్పర్శదర్శన నానికి వీలు కల్పించబడుతుంది.ఈ స్వామివార్ల స్పర్శదర్శనం టికేట్లు కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయి.

కార్తికదీపోత్సవం:-భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తరమాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

లడ్డుప్రసాదాలు: కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడుతున్నాయి.

పుష్కరిణి వద్ద లక్షదీపార్చన మరియు పుష్కరిణి హారతి:-కార్తిక సోమవారాలలో మరియు పౌర్ణమిరోజున పుష్కరిణీ వద్ద లక్షదీపోత్సవం మరియు పుష్కరిణి హారతి కార్యక్రమాలు నిర్వహించబడుతాయి.

కార్తికదీపోత్సవం: భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా అలయ ఉత్తర మాడవీది మరియు గంగాధర మండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

పుణ్యనదీహరతీ: నవంబర్ 15న కార్తికపౌర్ణమి సందర్భంగా పాతళగంగలో పుణ్యనదీహారతి కార్యక్రమం జరిపించ బడుతుంది. ఈ సందర్భంగా పాతళగంగ వద్ద ఉన్న కృష్ణవేణి విగ్రహానికి పూజాదికాలు,సారె సమర్పణ జరిపించబడుతాయి. అదే విధంగా జ్వాలాతోరణం కార్యక్రమం కూడా నవంబర్ 15న తేది సాయంకాలాన నిర్వహించబడుతుంది.

సాంస్కృతిక కార్యక్రమాలు: ఆలయ నిత్యకళావేదిక వద్ద ప్రతిరోజు ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.లక్షదీపోత్సవం,పుష్కరిణిహారతి రోజులలో పుష్కరిణి వద్ద ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతాయి.

యురేనియం తవ్వకాలు వద్దంటూ.. ఉప్పెనలా ఉద్యమం..!

దేవనకొండ,నవంబరు 2,ప్రభాతవార్త: కర్నూలు జిల్లా దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాల కోసం 68బోర్లు వేయుటకు వచ్చిన అనుమతులు నిలుపుదల చేయాలంటూ రోజురోజుకు ఉప్పెనలా ఉద్యమం ఎగసిపడుతుంది. శనివారం కప్పట్రాళ్ల స్టేజ్ వద్ద యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా కర్నూలు-బళ్లారి రహదారిపై 12గ్రామాల నుండి వేలాదిమంది ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి 3గంటల పాటు రాస్తారోకో చేపట్టారు. టిడిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిఎం డౌన్..డౌన్.. అంటూ నినాదాలు చేశారు. ఈ రాస్తారోకోకు మద్దతుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య, నెల్లిబండ, బంటుపల్లి, కరివేముల, తెర్నేకల్, కప్పట్రాళ్ల, కోటకొండ, బండపల్లి, బేతపల్లి, చెల్లెలచెలిమిల, జిల్లెడుబుడకల సర్పంచ్‌లు, ఎంపిటిసిల, వైసిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానుద్దేశించి ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ 2017లోనే ప్రజలను మభ్యపెట్టి కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టు పరిధిలో యురేనియం పరిశోధనలకు 9బోర్ల తవ్వకాలకు టిడిపి ప్రభుత్వంలోనే చేపట్టడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయన్నారు. యురేనియం తవ్వకాలు చేపడితే వాయుకాలుష్యంతో పాటు ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారన్నారు. కేంద్ర,రాష్ర ప్రభుత్వాలు స్పందించి యురేనియం తవ్వకాలపై అనుమతులు రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి తవ్వకాలు నిలుపుదల చేసేంతవరకు పోరాడుతామన్నారు. రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు జరుగకుండ ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని పేర్కొన్నారు. పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ ఆందోళన కార్యక్రమానికి వచ్చి ఎమ్మెల్యే విరుపాక్షి ప్రజలతో మాట్లాడి సోమవారం జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడిస్తామని చెప్పడంతో ప్రజలు ఆందోళన విరమింపచేశారు. 3గంటల పాటు రాస్తారోకో చేపట్టడంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

తవ్వకాల అనుమతులు రద్దు చేయాలి : టిడిపి నాయకుడు మల్లెపల్లె రంగడు,పి కోటకొండ

కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు చేపట్టేందుకు వచ్చిన అనుమతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యురేనియం తవ్వకాలు చేపట్టడం వల్ల మానవాళి,వన్యప్రాణులకు ఎంతో ముప్పు వాటిల్లుతుందన్నారు.

తవ్వకాలు జరిపితే పచ్చని పొలాలు నాశనమవుతాయి : మర్యాద రంగన్న,రైతు

కప్పట్రాళ్ల ఫారెస్ట్ సమీపాన పంటపొలాల్లో బోర్లు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నాం యురేనియం తవ్వకాలు చేపడితే తమ పచ్చని పొలాలు బీడుభూములుగా మారిపోతాయి. దీంతో రైతాంగానికి తీవ్రవ నష్టం వాటిల్లుతుంది.

ఆయిల్ ట్యాంకర్ ప్రమాద బాదితులు లోపల .. కారణమైన బడావ్యాపారి బయట..!

- సామాన్యులపైనే పోలీసుల ప్రతాపం

- బడా వ్యాపారిని తప్పించేందుకే యత్నాలు ..!

- బాదిత కుటుంబాల ఆరోపణ

- ఘటనపై విచారణ చేయిస్తా - సి.ఐ తబ్రేజ్

కోడుమూరు,నవంబర్ 2, ప్రభాతవార్త : కోడుమూరు పట్టణంలో గత మూడు రోజుల కింద జరిగిన ఆయిల్ ట్యాంకర్ ప్రమాద ఘటనపై ఇంత వరకు అతి గతి లేదు. కాగా ఇక్కడి పోలీసులు ప్రమాదానికి కారణమైన ట్యాంకర్ ఓనర్‌ను తప్పించే ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇది ఇలా ఉండగా శనివారం ఉదయం ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన మల్లమ్మ భర్త గోపాలతో పాటు,నష్టపోయిన బాదిత చిరువ్యాపారులైన ఖాజా,షేక్షావలి అనే వారు తమకు న్యాయం చేయాలని కోడుమూరు ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులను ఆశ్రయించారు. ఈ విషయంపై బాదితుల గోడును పట్టించుకోకుండా ఎస్.ఐ బాదితుల పైనే ప్రతాపం చూపించే ప్రయత్నాలకు దిగడం గమనార్హం. అసలు ఈ ప్రమాదం మీ వల్లే జరిగిందని కారణం చూపుతూ బాదితులను సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచుకొని మీ కేసులు పెడతామని హెచ్చరించడం శోచనీయం. సామాన్యులకు న్యాయం చేయాల్సిన పోలీసులు బాదితుల పైనే ప్రతాపం చూపడం ఏమిటని బాదిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆయిల్ ట్యాంకర్ ప్రమాదం వల్ల తమ వారు బతికి బట్టకట్టారని, అలాంటి వారికి దయ చూపించాల్సిన ఎస్.ఐ తమ వారినే నిందించి కేసులు పెడతానని పోలీసు స్టేషన్‌లో నిర్భందించారని వారు ఆరోపించారు. దీంతో ఇక్కడి పోలీసులు అనుసరించిన వైఖరి వల్ల బాదితులు లోపులుండగా ప్రమాదానికి కారణమైన బడా వ్యాపారి బయటం ఉండటంపై స్థానికులు పోలీసుల వైఖరిపై చర్చించుకుంటున్నారు. అయితే ఈ కేసుపై ప్రమాదానికి కారణమైన వారిపైనే చట్ట పరంగా చర్యలు తీసుకోని బాదితులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కోడుమూరు సి.ఐ వివరణ : గత మూడు రోజుల కింద కోడుమూరులో జరిగిన ఆయిల్ ట్యాంకర్ ప్రమాద ఘటనపై కోడుమూరు సి.ఐ తబ్రేజ్‌ను వివరణ కోరగా ఈ కేసుపై తాను వెంటనే పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తానని సమాధానం ఇచ్చారు. అంతే గాక బాదితులను అదుపులోకి తీసుకున్న విషయంపై కూడా ఆరాతీస్తానన్నారు.

సంక్రాంతి నాటిని గుంతలు లేని రాష్ట్రంగా తయారు చేస్తాం-బిసి

- రహదారుల మరమ్మతులకు రూ.860కోట్లు కేటాయింపు

నంద్యాల, నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి : సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేకుండా చేసి గుంతలు లేని రాష్ట్రంగా తయారుచేస్తామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అన్నారు. శనివారం అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం వెన్నెలపాలెం జంక్షన్‌లో రహదారులకు గుంతలు పూడ్చే కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఇంచార్జి. మంత్రి కోల్లు రవీంద్ర స్థానిక ఎమ్మెయల్‌లు పంచకర్ల రమేష్‌బాబు,బంగారు సత్యనారాయణమూర్తి, సుందరపువిజయకుమారు అర్‌అండ్‌బి ముఖ్యకార్యదర్శి కాంతిలాల్‌దండె తదితర ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు. ఈసందర్భముగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నాగరికతకు చిహ్నాలు రోడ్లు వలన అబివృద్ధి జరుగుతోంది తద్వారా పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాది అవకాశాలు పెరుగుతాయన్నారు.కాని నేడు దురదుష్టవశాత్తు రాష్ట్రంలో రహదారులునరకానికి దగ్గరిదారులుగా మారిన పరిస్తితి ఉందని దీనితో ఇతర రాష్ట్రాల ప్రజలు సైతము మనల్ని చూపి అవహేళన చేసే దుస్థితి దాపురించిందన్నారు. బిసి జనార్దనరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగు నెలల కాలంలోనే రహదారుల మరమ్మతుల కోసం రూ.860కోట్ల నిధులను కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గుంతలులేని రహదారుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే సంకల్పంతో రూ.860కోట్లు ఆర్‌అండ్‌బీ శాఖకు కేటాయించడం గర్వకారణమన్నారు. ఇంత భారీ ఎత్తున నిధులు కేటాయించినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి రుణపడి ఉంటానన్నారు. గడిచిన ఐదేళ్లల్లో వైకాపా ప్రభుత్వ హయాంలో ఏడాదికి రూ.1060కోట్లు మాత్రమే ఖర్చు పెట్టేవారని నేడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగు నెలల స్వల్ప కాలవ్యవధిలోనే రూ.860కోట్లు రోడ్ల మరమ్మతులకు కేటాయించడం అసాధారణ నిర్ణయమన్నారు. నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ముందుకుపోతున్న తీరును రాష్ట్రంలోని ప్రజలందరు గమనించాలన్నారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాలు వెంటాడుతున్న ఎన్డీయే కూటమి, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎక్కడ రాజీపడని విధంగా జనరంజక పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిదేనన్నారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశంలో రోడ్ల నిర్మాణంలో పీపీపీ విధానం అమలుతీరును పరిశీలిస్తున్నామని, ఆ నివేదికల ఆధారంగా రెండు నెలల్లో పీపీపీ విధానంలో ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు రాష్ట్రంలో చేపట్టవచ్చో అధ్యయనం చేసి టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఆర్‌అండ్‌బీ కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపురించిందన్నారు. గత ప్రభుత్వాల్లో ఆర్‌అండ్‌బీ కాంట్రాక్టర్లంటే తలఎత్తుకుని తిరిగే పరిస్థితి ఉండేదని కాని ఈ వైకాపా ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు చేసిన పనులకు కూడా బిల్లులు చెల్లించకపోవడంతో చాలా మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. అటువంటి తరుణంలో కాంట్రాక్టర్లను పార్టీ పేరుతో వేధించకుండా రూ.200కోట్లు చెల్లించిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. నాడు వైసీపీ ప్రభుత్వం 2019కు ముందు కాంట్రాక్టర్లు చేసిన పనుల పై విజిలెన్స్ ఎంక్వైరీలు అంటూ కోర్టు ఆర్డర్ ఇచ్చిన తరువాత కూడా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన పరిస్థితులు చూశామన్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్రంలోని అన్ని రోడ్లను గుంతలు లేకుండా తీర్చిదిద్దుతామన్నారు.

జగన్ హయాంలోనే యురేనియం పరిశీలనకు అనుమతులు

- టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 2, ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్న సమయంలోనే యురేనియం పరిశీలనకు అనుమతులిచ్చారని అయితే నేడు ఆలూరు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు రోడ్డెక్కి తెలుగుదేశం పార్టీపై, ముఖ్యమంత్రిపై నిందలు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అకేపోగు ప్రభాకర్‌లతో కలిసి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 175 స్థానాల్లో కేవలం 11 మాత్రమే వైసీపీకి ఇచ్చారని అయినా వారి ప్రవర్తనలో మార్పురాలేదన్నారు. ఒక పక్క వారి అధినేత దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతుంటే ఉంటే వారి అనుచరులు మాత్రం ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలోని పలు గ్రామాల్లో యురేనియం తవ్వకాల కోసం పరిశీలన చేస్తుంటే దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే చేయిస్తున్నట్లు ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తు ధర్నాలకు దిగుతున్నారని అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు ఎన్డియే ప్రభుత్వం ఎలాంటి అన్యాయం జరగబోదని ప్రస్తుతం శాంపిల్స్ సేకరిస్తున్నారని నిర్ధారణ కాలేదన్న విషయాన్ని గుర్తించుకొని మండలంలోని గ్రామాల ప్రజలు సంయమనం పాటించాలని తెలిపారు.

తాగునీటి సరఫరాపై దృష్టి సారించండి

: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరుటౌన్, నవంబర్ 2, ప్రభాతవార్త : నందికొట్కూరు మున్సిపాలిటీ ప్రజలకు తాగునీటి సరఫరాపై దృష్టి సారించండని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మున్సిపాలిటీ అధికారులను అదేశించారు. మున్సిపాలిటీకి నీరు సరఫరా చేసే మల్యాల సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌ను శనివారం ఎమ్మెల్యే జయసూర్య పరిశీలించారు. ఈ సందర్భంగా జయసూర్య మాట్లాడుతూ సమీపంలో అత్యంత నీటి వనరులు ఉన్నప్పటికీ నందికొట్కూరు పట్టణానికి నీటి సరఫరా చేయడంలో ఎప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో మంజూరైన నిధులతో చేపట్టిన ట్యాంకుల నిర్మాణాలు, వాటి కోసం వేసిన పైపులైన్లు, అవి ఎంత వరకు ఉపయోగించుకున్నది, ఎంత మేర నిరుపయోగంగా ఉన్నవి అనే విషయాలకు సంబంధించి రికార్డు తయారు చేసి తనకు అందజేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బేబి, కౌన్సిలర్ భాస్కరరెడ్డి, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా అల్లూరు గ్రామం నుంచి నందికొట్కూరుకు వేస్తున్న బీటి రోడ్డు పనులను కూడా మ్మెల్యే గిత్తా జయసూర్య పరిశీలించారు.

రూ.80 లక్షలతో 65 కిలోమీటర్ల రోడ్లుకు మరమ్మత్తులు

- రెండవ కోటాతో సంక్రాంతికి పనులు పూర్తి : ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, నవంబర్ 2, ప్రభాతవార్తః ఆళ్లగడ్డ తాలూకకు రూ.80 లక్షలతో 65 కిలోమీటర్ల మేర రోడ్లకు గుంతలు పూడ్చే పనులు చేపట్టామని రెండవ కోటాలో రూ. 4 కోట్లు మంజూరు చేయించుకొని సంక్రాంతికి పనులు పూర్తిచేయిస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మిషన్ పార్టు హోల్ ఏపీ ఫ్రీ రోడ్ల గుంతలు పూడ్చే కార్యక్రమం శనివారం ఆళ్లగడ్డలోని చింతకుంట గ్రామం నుండి కోవెలకుంట్ల రోడ్డులో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ముఖ్య అతిథిగా హాజరయి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అంటే గుంతల రాష్ట్రంగా పేరుగాంచిందని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలో ఏవరు ప్రయాణాలకు ఇబ్బంది పడకూడదని సిఎం చంద్రబాబు నాయుడు ముందుగా రోడ్లకు మరమ్మత్తులు చేపడుతున్నారన్నారు. అందులో భాగంగానే ఆళ్లగడ్డ నుండి కోవెలకుంట్ల రోడ్డులోని గుంతలను పూడిపిస్తున్నామని తెలిపారు. అలాగే రెండవ కోటాలో రూ. 4 కోట్లు మంజూరు చేయించుకొని మిగతా పనులు మొదలు పెడతామన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నిధులు తెప్పించుకొని ప్రతి ఒక్క పనిని పూర్తిచేసి టిడిపి ప్రభుత్వంలో ఆళ్లగడ్డను అభివృద్ధి బాటలో నడిపిస్తామని ఆమె తెలిపారు.

ప్రభంజనంగా మారిన.. ప్రభాతవార్త కథనం..!

: ఆర్ఎంపిల క్లీనిక్‌లలో డిహెచ్ఎంవో తనిఖీలు

: నోటిసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం

: అర్హత లేకుండ వైద్యం చేస్తే కేసులు నమోదు

ప్యాపిలి నవంబరు2(ప్రభాతవార్త): ఆర్ఎంపిల చేతిమాత్ర..వైకుంఠయాత్ర..అన్న ప్రభాతవార్త కథనం ప్యాపిలి పట్టణంలో ప్రభంజనంగా మారింది. ప్రభాతవార్తపై స్పందించి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్యాపిలి ప్రభుత్వవైద్యశాల డాక్టరు వాణిశ్రీ ఆర్ఎంపిల క్లీనిక్‌లు, మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదికను పంపించారు. ప్రభాతవార్త కథనంపై స్పందించిన డిఎంహెచ్‌వో వెంకటరమణ శనివారం ప్యాపిలిలోని దేవేంద్ర, సాయన్న క్లీనిక్‌లలో డిఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గతంలో మెడికల్ అధికారి, డ్రగ్స్ ఇన్‌స్పెక్టరు తనిఖీలలో కాలం చెల్లిన మందులు లభించాయి. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో వెంకటరమణ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వ లైసెన్సు లేకుండ అర్హత లేకుండ ఆర్ఎంపిలు వైద్యం చేస్తున్నట్లు గుర్తించామని, ఆర్ఎంపిలకు సోమవారం నోటిసులు జారీ చేస్తామని, నోటిసులకు సమాధానం తరువాత మరోసారి తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తున్న క్లీనిక్‌లను సీజ్ చేయడంతో పాటు ఆర్ఎంపిలపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించి కలెక్టరు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్ఎంపిల క్లీనిక్‌లలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. గతవారంలో మెడికల్ అధికారి, డ్రగ్స్ ఇన్‌స్పెక్టరు తనిఖీలలో కాలం చెల్లిన మందులతో పాటు ఆర్ఎంపిల క్లీనిక్‌ల లో సెలైన్ బాటిళ్టు పెట్టడం, అపరిశుభ్రత వాతావరణం వంటి అంశాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవైద్యశాల డాక్టరు వాణిశ్రీ, నితీష్, వైద్య సలహా అధికారి రాఘవేంద్రగౌడు తదితరులు పాల్గొన్నారు.

చెంచులజీవన ప్రమాణాల పెంపొందించేందుకు పకడ్బందీ సర్వే నిర్వహించండి

నంద్యాల,నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి

నల్లమల అటవీ ప్రాంత పరదిలోని చెంచు గూడెం లలో మెరుగైన జీవన ప్రమానాలు పెంపొందించేందుకు పకడ్బందీ సర్వే నిర్వహించాలనికలెక్టరు రాజకుమారి పంచాయితీ సెక్రటరీలు వెల్ఫేరు అసిస్టెంట్‌ను అదేశించారు.శనివారము కలెక్టరేట్‌లోని పిజిఆర్‌యస్ హాల్లో చెంచుల జీవన ప్రమానాల సర్వేపై సచివాయల సిబ్బందితో కలెక్టరు సమీక్షించారు జిల్లా గిరిజన సంక్షేమ అదికారి వెంకట శివప్రసాదు, అత్మకూరు డిఎల్డిఓ సూర్యనారాయణ నంద్యాల డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 14 మండలాల్లోని 48 చెంచుగూడెంలలో 2095 కుటుంబాల్లో దాదాపు 8000 మంది చెంచు గిరిజనులు జీవనము కొనసాగిస్తున్నారని వారి జీవన ప్రమానాలు పెంపొందించేందకు పకడ్బందీ సర్వే నిర్వహించి సమగ్ర వివరాలు సేకరించాలని పంచాయితీ సెక్రటరీలు వేల్ఫేరు అసిస్టెంట్ ను అదేశించారు. గూడెంలలో పక్కా ఇల్లు త్రాగునీటి సౌకర్యము విద్యుత రహదారి సౌకర్యము టాయిలెట తదితర కనీస అవసరాలు క్రపతాప్యకించి రేషన్‌కార్డు అదార్ అరోగ్య, కుల దృవీకరణ తదితరాలతో పాటు వారి జీవన చెంచుల జీవన ప్రమానాల మెరుగులకు ఏఏ చర్యలు చేపట్టాలి అనే అంశాలపై సమగ్ర వివరాలు సేకరించాలన్నారు. ఇందుకోసం 32 కాలమ్‌లతో కూడిన ప్రోఫార్మా అందచేస్తున్నామని సచివాయల సిబ్బంది 5 మంది గ్రూపుగా వెల్లి ఫైలెట్ సర్వే నిర్వహించాలన్నారు. గూడెం ప్రజలతో కలిసి పోయి నెమ్మదిగా వివరాలు సేకరించి పక్కా సమాచారముతో కూడిన నివేదికలు ఈ నెల 5 తేదిలోగా అంద చేయాలని కలెక్టరు అదేశించారు. ఇటీవల తాను మూడు గూడెంలను సందిర్శంచానిన నివస్తున్న గుడిసెలపై టార్పాలిన్ కప్పుకోవడం మంచినీటి సౌకర్యము లేక పోవడము పిల్లలు తల్లిదండ్రుల వెంట అడవుల్లోకి వెల్లడము పరిశుబ్రతగాలేక పోవమడుతో గమనించానన్నారు. జిల్లాలో ఇంకా జనాల గూడెం పెర్చెరువు గూడెంలకువిద్యుత్ సౌకర్యము లేదన్నారు చెంచుగూడెంలలో జీవనప్రమానాలు పెంపొందించేందుకు పక్కా సమాచారాన్ని సేకరించి ఇస్తే చక్కటి డిపిఆర్ తయారు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తే అబివృద్ధి చేసేందుకు అవకాశము ఉంటుందని కలెక్టరు చెప్పారు.

నవంబరు 2నుండి జనవరి 1 వరకు కార్తీ మాస పూజలు

కోవెలకుంట్ల, నవంబరు 2,ప్రభాతవార్త

కార్తీ మాసము అరంభము కావడముతో నవంబరు 2నుండి 2025 జనవరి 1వ తేది వరకు కార్తీ మాసపూజలు నిర్వహిస్తామని అయ్యప్పగురుస్వామి గడ్డంనాగేశ్వరరెడ్డి అన్నారు. కార్తీ మాసము శనివారము నుండి ప్రారంభము కావడముతో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయలం మాలదారణ స్వీకరించారు. ఈసందర్భముగా అయ్యప్పలలందరికి పూజ అనంతరుము బోజన సదుపాయలు కల్పించారు. ఈ రోజు కాకుండా జనవరి 1వరకు నిత్యము అలయం అన్నదానము ఉంటుందని చెప్పారు.

కన్నపిల్లలే కసాయిగా మారిన వేళ.. మానవత్వం చాటుకున్న సిఐ..!

పత్తికొండ,నవంబరు 2,ప్రభాతవార్త

ప్రస్తుత సమాజంలో కన్నపిల్లలు తల్లిదండ్రుల పట్ల కసాయిలుగా మారుతున్నారు. దీంతో పిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు అనాధాశ్రమంలో కానీ లేదా ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ మనోవేధనకు గురవుతున్నారు. ఇలాంటి సంఘటనే గురువారం అర్ధరాత్రి పత్తికొండ పట్టణంలోని కరెంటు ఆఫీస్ వెనుకభాగాన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సుభద్రమ్మ అనే 70ఏళ్ల వృద్ధురాలిని కన్నకొడుకు గురువారం ఉదయం 1వ తేదీ కావడంతో పింఛన్ తీసుకుని అదేరోజు అర్ధరాత్రి తల్లిని కరెంటు ఆఫీస్ వెనుకబాగాన రోడ్డుపక్కన వదిలి పెట్టి పారిపోవడం జరిగింది. అయితే యశోద గార్డెన్ దగ్గరున్న కాలనీవాసులు పోలీసులకు సమాచారం చేరవేశారు. స్పందించిన సిఐ జయన్న ఆ వృద్ధురాలి కాలుకు గాయం కావడంతో మొదటగా ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. ఇంతలో వృద్ధురాలి వివరాలు సేకరించి కూతురు కూడా ఉందని తెలుసుకుని కూతురిని ఆసుపత్రికి పిలిపించడం జరిగింది. అయితే కూతురు కూడా తల్లిని తీసుకెళ్లకుండ ఇంటికి తాళం వేసి వెళ్లిపోయింది. ఈ విషయం తెలుసుకున్న సిఐ జయన్న కూతురుని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి వృద్ధురాలిని పంపడం జరిగింది.

బెల్ట్‌షాపుల కోసం భారీగా విన్నపాలు..!

మద్దికెర,నవంబరు 2,ప్రభాతవార్త

నాణ్యమైన మద్యం నిర్ణీత ధరకే అమ్మకాలు చేపట్టడంతో కూటమి ప్రభుత్వానికి మందుబాబుల నుండి మంచిపేరు వస్తుంది. మండలంలో మద్యం బెల్ట్ షాపు నిర్వహణ ఆశావాదుల సమాచారం మేరకు మండలంలో బెల్ట్‌షాపులు మాకు కేటాయించాలంటే మాకు కేటాయించాలని పలువురు తెలుగు తమ్ముళ్లు వారి గ్రామాలలోని అధినాయకుల దగ్గర విన్నపాలు కొనసాగించడంతో ఆ అధినాయకులు పార్టీ పెద్దలతో ఈ విషయంపై చర్చించినట్లు సమాచారం. మండలంలో దాదాపు 30కిపైగా బెల్ట్‌షాపులకు విన్నపాలు సమర్పించినట్లు మండలంలో మందుబాబులు అనుకుంటున్నారు. అయితే పార్టీ పెద్దలు బెల్ట్‌షాపు నిర్వహణకు అనుమతి ఇస్తారో లేదో వేచిచూడాలి అని వారంటున్నారు.

వీధిన పడిన కుటుంబాలు

:- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు

తుగ్గలి,నవంబరు 2,ప్రభాతవార్త : తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో స్థానికంగా ఉన్నటువంటి స్టేట్ బ్యాంక్ ప్రాంగణంలో ఉన్న కొన్ని కుటుంబాలు కొన్నేళ్లుగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే పెండేకల్ రైల్వేజంక్షన్ నుండి గుత్తి రైల్వే జంక్షన్ వరకు కొత్త రైల్వే లైన్ పనులు ప్రారంభమయ్యాయి. గత కొంత కాలంగా భారతీయ రైల్వే అధికారులు పెండేకల్ రైల్వే జంక్షన్‌లో డబుల్ లైన్ డబ్లింగ్ రైల్వే పనుల కోసం రైల్వే స్థలాన్ని సర్వే చేయడం జరిగింది అయితే రైల్వే స్థలాన్ని సర్వే చేయగా కొన్ని కుటుంబాలు ఆ స్థలంలో ఇళ్లను నిర్మించుకుని ఎన్నో ఏళ్లగా నివాసం ఉంటున్నారు. రైల్వే ఉన్నతాధికారులు రైల్వే స్థలంలో ఉన్న ఇళ్లను శనివారం జెసిబి యంత్రాలతో తొలగించడం జరిగింది. కట్టెదుటే కట్టుకున్న ఇళ్లను కూల్చివేయడంతో కొన్ని కుటుంబాలు వీధిన పడి దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఇళ్లను కోల్పోయి వీధిన పడ్డ కుటుంబాలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. అయితే స్థానిక నాయకులు కలగజేసుకుని ఇళ్లను కోల్పోయిన బాధితులకు పత్తికొండ ఎమ్మెల్యే సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాలను కేటాయించి ఆర్థిక సహాయం అందేలా చూడాలని బాధితులు కోరుతున్నారు.

గోనెగండ్లలో ఘనంగా బీవీ మోహన్‌రెడ్డి జయంతి వేడుకలు

గోనెగండ్ల, నవంబరు,2,ప్రభాతవార్త : మండల కేంద్రమైన గోనెగండ్లలో దివంగత నేత మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి 76వ జయంతి వేడుకలు శనివారం మండల టీడీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ఆయన చిత్రపటానికి పూలవేసి నివాళ్లు అర్పించారు.టీడీపీ నాయకులు మేజర్ సర్పంచ్ హైమావతి,నజీర్‌సాహెబ్,నూరఅహ్మద్,తిరుపతయ్యనాయుడు,బేతాళ బడేసాబ్, రామాంజినేయులు, రమేష్‌నాయుడు,భారతం రహంతుల్లా,కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీవీ మోహన్‌రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడ్డాడని అన్నారు.ఎమ్మిగనూరు అభివృద్ధికి ఎంజీ సోమప్ప తరువాత అంత పాటు పడిన వ్యక్తి ఒక్క మోహన్‌రెడ్డి మాత్రమే నని వారు అన్నారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,బ్రెడ్‌లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వలి, హనుమంతు,మాజీ సర్పంచ్ రంగముని,కులుమాల రాముడు, చాంద్,ఫకృద్దిన్,అడ్వకేట్ చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు,ఉట్ల రంగస్వామి,శ్రీధర్,డా, మిన్నల్లా, అబ్దుల్, రంజాన్,మదీనా,షఫి,హరి,పొట్ట రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వం లక్ష్యం

గోనెగం డ్ల,నవంబరు,2,ప్రభాతవార్త

రీ సర్వేలలో జరిగిన పోరపాట్లను సరిచేసేందుకు రైతులు భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అని తహశీల్దార్ కుమారస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని భూ సర్వే గ్రామ సభ నిర్వహించారు.గ్రామంలో ఈ సభకు రైతులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గ్రామ రైతులు దాదాపు 100 మంది పైగానే తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు,మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది.అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.దీంతో రైతుల దగ్గర ను ంచి వినతి పత్రాలను తహశీల్దార్ స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలతో కుడిన వినతి పత్రాలను ఆయన తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ శిరీషా,సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల పొలాల సమస్యలు పరిష్కరిస్తాం

:-మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి

మంత్రాలయం,నవంబర్ 2,ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న పొలాల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామనిమంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు.శనివారం మండల పరిధిలోని సౌళహళ్ళి,సింగరాజనహళ్ళి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.రీ-సర్వే చేసిన భూములకు చెందిన సమస్యలను ధరఖాస్తుల రూపంలో స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌళహళ్ళి గ్రామంలో సుమారు 134,సింగరాజనహళ్ళి గ్రామంలో 67 భూముల సమస్యలు తమదృష్టికి ధరఖాస్తుల రూపంలో వచ్చాయన్నారు.త్వరలోనే ఆయా గ్రామాల విఆర్ఓలతో సమావేశం నిర్వహించి ఆయా గ్రామాల రైతులు భూముల సమస్యలు పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అశోక్,విఆర్ఓలు రాజు,ఆనందు గ్రామ సర్వేయర్‌లు తిమ్మేష్,ఉరుకుందాచారి,బీరప్ప,నవీన్,నాగమణి,అనూష,చిట్టి,హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరుడి అనుగ్రహం అందికి కలుగాలి - మంత్రి

నంద్యాల, నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిది

.కార్తీక మాసములో ప్రజలందరికి ఈశ్వరుడి అనుగ్రహము కలిగి అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఈశ్వరుడిని కోరుకున్నామని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్, జల్లా కలెక్టరు రాజకుమారిలు అన్నారు. కార్తీక మాసము అరంభము కావడముతో నంద్యాల పట్టణంలోని ప్రదమ నందీశ్వర దేవాలయంలో నందీశ్వరునికి మంత్రిషరూక్, కలెక్టరు రాజకుమారిలు అబిషేకము అనంతరము పూజలు నిర్వహించారు అ తర్వాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాని మంత్రి మరియు కలెక్టరు ప్రారంబించడము జరిగింది.ఈసందర్భముగా వారు మాట్లాడుతూ ప్రదమ నంది దేవస్థానము కున్న విస్థీరణం ఏ దేవస్థానానికక నంద్యాలలో లేదిన ఈ దేవాలయం అబివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందస్తానని దేవస్థానంలో జరుగవలసిన పనులుపై ఒక నివేదికి తయారు చేసి తనకు ఇస్తే దేవాదాయ శాఖ మంత్రి తో మాట్లాడి దేవస్థానములో అబివృద్ధి పనులకు తగినంత నిదులు విడుదల చేయిస్తానని మంత్రి చెప్పారు. దేవస్థానానికి ప్రమారి గోడ మరియము ఉత్తరం తూర్పు వైపుఎన మాడవీదులు అలాగే ఒక మినరల్ వాటర్ ప్లాంటు అసంపూర్తిగా ఉన్నపటువటంఇ గదుల నిర్మాణం గురించి దేవస్థానం అదికారులు సేవకులు మంత్రికి వివరించారు. ఈకార్యక్రమంలో కలెక్టరు రాజకుమారితో పాటు ప్రముఖ న్యాయవాది రామచంద్రరావు బలిజ సంఘం నాయకులు రాజారం,12వార్డు కౌల్సిలరు శ్యాందుర్‌గుస్తా, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప స్వామి దేవాలయంలో వెండి కిరీటాలు చోరీ

పెద్దకడుబూరు,నవంబరు 2,ప్రభాతవార్త

మండల పరిధిలో కల్లుకుంట గ్రామంలో వెలసిన బీరప్ప స్వామి దేవాలయం నందు శుక్రవారం రాత్రి దాదాపు రూ.1లక్ష విలువ చేసే వెండి కిరీటాలు చోరీ జరిగినట్లు గ్రామస్తులు శనివారం విలేకర్లకు తెలిపారు. దేవాలయంలో స్వామి వారికి భక్తులు మొక్కుబడిగా ఇచ్చిన వెండి కిరీటాలను ఎవ్వరు లేని సమయంలో బీరప్ప స్వామి దేవాలయంలోకి దొంగలు చొరబడి స్వామి వారి వెండి కిరీటాలను దొంగలించుకెళ్లారని గ్రామస్తులు వాపోయారు. దేవాలయంలో దొంగతనం చేసిన వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

నీటిసంఘాల ఎన్నికలకు ఓటరు జాబితా సిద్ధం చేయండి

- తహశీల్దార్ శివరాముడు

ఆదోని,నవంబరు 2,ప్రభాతవార్త : నీటిసంఘాల ఎన్నికలకు ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తహశీల్దార్ శివరాముడు పేర్కొన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో కలిసి నీటి సంఘాల ఎన్నికలకు ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్దహరివాణం, సంతెకూడ్లూరు, బసాపురం,బలాదూర్,చిన్నగోనెహాల్,మదిరె,ఇస్వి,ఢణాపురం,నాగనాథనహళ్లి గ్రామాలకు సంబంధించి నీటి సంఘాల ఎన్నికలు ఓటరు జాబితాను సిద్ధ చేసి ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ప్రచురించి ఏదైన సందేహాలు ఉంటే 11వ తేదీ నుండి 12వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించి పటిష్టమైన ఓటరు జాబితాను తయారు చేయాలని సంబంధిత అధికారులకు తహశీల్దార్ ఆదేశించారు.

సుండిపెంట ప్రజలకు మంచీనీటి సరఫరా చేయాలి

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్02,ప్రభాతవార్త

నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం సుండిపెంట గ్రామ ప్రజలకు వీలైనంత త్వరలోనే జలవనురులశాఖ అధికారులు అయా కాలనీలకు మంచినీటి సరఫరా చేయాలని ఐ.ఎఫ్.టి.యు ఉమ్మడి జిల్లాల ఆధ్యక్షులు వై.అశీర్వాదం తెలిపారు.కాలనీలో గత 15 రోజుల నుండి నీటి సరఫర నిలిచిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.శ్రీశైలం జలశయం అతి సమీపంలో ఉన్నా మంచీనీటికి కరువు ఏర్పడడం అధికారుల నిర్లక్ష్యంకు నిదర్శనం అన్నారు.గత ప్రభుత్వ పాలకులు కొట్ల రూపాయలు ఖర్చు చేసి పైపులైన్‌లు ఏర్పాటు చేసిన మంచీనీటి సరఫర చేయడంలో గత ప్రభుత్వ విపలమైందని చెప్పారు.కాలనీ ప్రజలకైతే మంచినీటి కష్టాలు తప్పడం లేదని పేర్కన్నారు.ఈ సుండిపెంట గ్రామ నీటి సమస్యను శాశ్వత పరిస్కారం చూపే విధంగా నియేజకవర్గ ప్రజాప్రతినిధి,నంద్యాల జిల్లా కలేక్టర్ చోరవచూపాలని వారు కోరారు.

పట్టణంలో పునరుత్థాన వేడుకలు

ఆత్మకూరు,నవంబర్02,ప్రభాతవార్త: పెద్దలను స్మరించుకుంటూ పునరుత్థాన పండుగ వేడుకలను శనివారం పట్టణంలోని ఎస్పీజిపాలెంలో సమాదుల తోటలో ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించుకున్నారు. ఇందిరానగర్ సిఎస్ఐ చర్చి ఫాదర్ రేవరేన్ ఐజక్ బాబు, ఎస్పీజిపాలెం సిఎస్ఐ చర్చి ఫాదర్ రేవరేన్ త్యాగరాజు బాబులు 4గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాదుల తోటను సందర్శించేందుకు పిల్లపాపాలతో కలసి కొత్త దుస్తులు ధరించి సమాదుల దగ్గర మృతి చెందిన పెద్దలను స్మరించుకుంటూ బాణసంచారం, పూలమాలలతో పెద్ద ఎత్తున్న వేడుకలను నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 2వతేది పునరుత్థాన వేడుకలను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారు. సమాదుల తోటలో పెద్దలకు ప్రత్యేక ప్రార్థనాలు చేసేందుకు వారం రోజులుగా ముందుగానే సమాదులను మళ్లీ కొత్త హంగులతో ఏర్పాటు చేసుకొని కుటుంబ సభ్యులతో కలసి ఇక్కడికి చేరుకోవడం విశేషం.

విజ్ఞాన శాస్త్రంలో జాతీయ స్థాయిలో ఎన్నికైన ప్రభుత్వ పాఠశాలలు

బనగానపల్లె, నవంబర్02, ప్రభాతవార్త: టాటా విండ్ పవర్ మరియు అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పునరుత్పాదక శక్తి, వైజ్ఞానిక ప్రదర్శనలో అక్టోబర్ 17 నుండి 19వ తేది వరకు జరిగిన 12 రాష్ట్రాలు అనగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్, ఛత్తీష్‌ఘడ్, రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్ నుండి సైన్స్ నమునాలు, క్విజ్, పోస్టర్, మేకింగ్ అనే మూడు విభాగాల్లో బనగానపల్లె, అవుకు మండలాల్లో గల పాఠశాలల్లో ఎంపియుపీఎస్ వేములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుండ్లశింగవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బనగానపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బనగానపల్లె పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

అన్ని రాష్ట్రాల నుండి 70 మంది విద్యార్థులు పాల్గొన్నప్పటికి గవర్నమెంట్ హైస్కూల్ నుండి క్విజ్ కాంపిటిషన్‌లో 9వ తరగతి విద్యార్థి సి.బద్రీనాథ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి, 8వ తరగతి విద్యార్థి పోస్టర్ మేకింగ్‌లో 3వ స్థానంలో, మహేశ్వరరెడ్డి విజయం సాధించి దేశ రాజధాని ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు గైడ్ టీచర్లు అయిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు జి.వి.శివప్రసాద్, బి.మాధవస్వామిలు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రామకృష్ణ, గుండ్లశింగవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐజయ్య, బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ టీచర్లు శివప్రసాద్, మాధవస్వామి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బాల ఓబులమ్మ, కృష్ణారెడ్డిలను మరియు ఎంపికైన విద్యార్థులను ప్రశంసించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుండి బద్రీనాథ్, మహిధర్, శ్రీనాథ్, మధులోహిత, బాలుర ఉన్నత పాఠశాల నుండి రక్షిత, చైత్ర, ధరణి, మహేశ్వరరెడ్డి, రాకేష్, తేజ, గుండ్లశింగవరం పాఠశాల నుండి మధుచందన, మదన ప్రదీప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో అభినందన సభ

బనగానపల్లె, నవంబర్02, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాల నందు యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎన్.ప్రతాప్, జిల్లా ఆడిట్ కన్వీనర్ యు.దస్తగిరి ఆధ్వర్యంలో కొమ్మలపాటి బెన్నుకు ఎంబీబీఎస్ సీటు రావడం పట్ల అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ అధ్యక్షులు ఎన్.ప్రతాప్ మాట్లాడుతూ యూటీఎఫ్ విద్యారంగం పట్ల స్పృహ కలిగిన సంఘం, విద్యార్థుల అభివృద్ధిని కాంక్షించే సంఘమని కొమ్మలపాటి బెన్నును అభినందించడం జరిగింది. బెన్ను తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే బిడ్డగా మహోన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. కళాశాలలో విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని, వైద్య విద్యలో మంచి పేరు, ప్రతిష్ఠలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.సుంకన్న, బి.సుధాకర్, సి.కృష్ణయ్య, నాగరాజు, వై.మనోహర్, పూజారి శ్రీనివాసులు, కె.గోపాల్, చంద్రశేఖర్, లక్ష్మిదేవి, విజయ, జాస్మిన్ బీబీ తదితరులు పాల్గొని అభినందన సభను జయప్రదం చేశారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6న జాబ్‌మేళా

బనగానపల్లె, నవంబర్02, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 6వ తేది బుధవారం మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లలిత మరియు జేకేసీ సమన్వయకర్త జి.నీతమ్మలు తెలిపారు. జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ జాబ్‌డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మెగా జాబ్‌డ్రైవ్‌లో ఎంఆర్ఎఫ్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంకు, టీవీఎస్ సుందరం ఫాస్ట్‌నియర్స్ లిమిటెడ్ అనే కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. ఇంటర్, డిప్లమో, బీటెక్, డిగ్రీ చదివిన, చదువుతున్న నిరుద్యోగ అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు. మరిన్ని వివరాలకు ఉమా శంకర్ 8465067538 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

కర్నూలు మున్సిపల్, నవంబర్ 2, ప్రభాతవార్తః నగరంలోని వాణిజ్య సంస్థలు, వ్యాపారులు తప్పనిసరిగా నగరపాలక సంస్థ ట్రేడ్ లైసెన్సులు పునరుద్దరణ చేసుకోవాలని లైసెన్స్ లేనివారు వెంటనే తీసుకోవాలని లేనిపక్షంలో సంబంధిత దుకాణంపై చర్యలు తీసుకుంటామని నగర పాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ హెచ్చరించారు. శనివారం నగర పాలక కార్యాలయంలో ఆయన ఛాంబర్‌లో ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి పారిశుద్ధ్య తనిఖీ దారులతో ట్రేడ్ లైసెన్స్‌ల జారీ పునరుద్దరణలపై డివిజన్ల వారిగా సమీక్షించారు. ట్రేడ్ లైసెన్స్‌ల ఫీజుల రూపంలో నగరపాలకకు ఆదాయం రావాల్సి ఉందన్నారు. శానిటేషన్ సెక్రెటరీలు అయా సచివాలయ పరిధిలో పర్యటించేలా చూడాలని ప్రతి దుకాణాదారుడు వ్యాపారస్థుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకునేలా, పునరుద్దరించుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్టుగా లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ స్వర్ణలత, వీర కుమార్‌లు పాల్గొన్నారు.

వ్యాపార మార్కెటింగ్ నైపుణ్యాలు, అవసరాలపై శిక్షణ తరగతులు

ఆదోని,నవంబరు 2,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపిఎస్ఎస్‌డిసి) వారి సౌజన్యంతో హిందుస్తాన్ కోకోకోలా బేవరజిస్ ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నటువంటి డిగ్రీ విద్యార్థిని,విద్యార్థులకు వ్యాపార మార్కెటింగ్ నైపుణ్యాలు,అవసరాల గురించి రెండురోజులు శుక్ర,శనివారాల్లో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో నైపుణ్యాలను విద్యార్థులకు బోధించడానికి విజయవాడ నుండి హిందుస్తాన్ కోకోకోలా బేవరజిస్ వైఏడి ఫౌండేషన్ తరుపున పిఎం ఖలీల్ భాషా విచ్చేసి వారికి వ్యాపార మార్కెటింగ్‌లోని మెళకువలను తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులలో కళాశాల ప్రిన్సిపల్ మురళీమోహన్ మాట్లాడుతూ ఈ నైపుణ్యాలు పొందిన విద్యార్థులు శిక్షణ సర్టిఫికేట్ మరియు హిందుస్తాన్ కంపెనీ వారి నియమాకాలు ఇవ్వబోతున్నారని తెలియజేశారు. ఈ సదస్సులో నైపుణ్యాభివృద్ధి కోఆర్డినేటర్ నరసప్ప,కళాశాల వాణిజ్యవిభాగాధిపతి చంద్రశేఖర్,కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రామకృష్ణ,వైస్ ప్రిన్సిపల్ బాలాస్వామి పాల్గొన్నారు.

లబ్దిదారునికి పింఛన్ అందజేసిన యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి

బనగానపల్లెరూరల్, నవంబర్02, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో కూరగాయల సుబ్బమ్మ కుమారుడు సయ్యద్ రాజశేఖర్ కిడ్నీలు చెడిపోయి బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి ఈ విషయాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన సహాయ సహకారాలతో కిడ్నీలు చెడిపోయి బాధపడుతున్న సయ్యద్ రాజశేఖర్‌కు సికెబియూ పింఛన్‌ను ప్రభుత్వం నుండి మంజూరు చేయించి శనివారం లబ్దిదారుడు రాజశేఖర్‌కు రూ.10వేలు పింఛన్ నగదును బండి మౌలీశ్వరరెడ్డి, సచివాలయ సిబ్బంది అందజేశారు. దీంతో లబ్దిదారుని కుటుంబ సభ్యులు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి, బండి మౌలీశ్వరరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తేదేపా నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

అవుకు, నవంబర్ 2, ప్రభాతవార్తః అవుకు మండలంలోని చర్లోపల్లి గ్రామం నందు గ్రామస్థులతో ఎస్ఐ రాజారెడ్డి అవగాహన

చిప్పగిరిలో వైన్‌షాప్ రగడ..!

– వైన్‌షాపుకు కొలతలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

చిప్పగిరి,నవంబరు 2,ప్రభాతవార్త

మండల కేంద్రమైన చిప్పగిరిలో ప్రభుత్వ లైసెన్స్ వైన్‌షాప్ రగడ రోజురోజుకు చోటుచేసుకుంటూనే ఉంది. చిప్పగిరి షాపు నేమకల్లు గ్రామానికి చెందిన సురేష్‌కుమార్‌కు లాటరీ ద్వారా వచ్చింది. లాటరీకి ముందు 8మంది భాగస్తులు కలిసి ఎవరికి తగిలినా కలిసి షాపు నడుపుకోవాలని ఒక అగ్రిమెంట్ రాసుకున్నట్లు పేర్కొంటున్నారు. అయితే మొదట వైన్‌షాపు పెట్రోల్ బంక్ రాఘవేంద్ర స్వామి టెంపుల్ దారిలో కేటాయించగా తిరిగి శనివారం ఎక్సైజ్ అధికారులు కొలతలు నిర్వహిస్తూ,పాత వైన్ షాపు దగ్గర కొలతలు నిర్వహిస్తూ వున్నారు. పెట్రోల్ బంక్ వద్ద షాపు దగ్గర భాగస్తులు అందరు కలిసి వాదోపవాదాలు చేసుకుంటూ షాపు అక్కడ మార్చాలంటే లేదు షాపు ఇక్కడే ఉండాలంటూ వాదించుకున్నారు. ఆలూరు ఎక్సైజ్ అధికారుల కళ్ల ముందటే ఈ తతంగమంతా జరిగింది. చిప్పగిరిలో వైన్‌షాపు రగడ రోజురోజుకు మూడుపూలు..ఆరుకాయలుగా వర్ధిల్లుతూనే ఉంది. ఇలాగే వైన్‌షాప్ గొడవ రోజురోజు జరిగితే పెద్దఎత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉందని పులువురు ప్రజలు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి ప్రజలకు ఇబ్బంది లేకుండ నిబంధనల ప్రకారం ఉండే చోట వైన్‌షాపు కేటాయించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

మండలంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్‌షాపులు

చిప్పగిరిలో వైన్‌షాప్ ప్రభుత్వం కేటాయించగా షాపు కాదని బెల్ట్ షాపులు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఒక్కొక్కరి వద్ద రూ.50వేలు బెల్ట్‌షాపుకు డిపాజిట్ చేయించుకుని బెల్ట్‌షాపు గ్రామాల్లో అనధికారికంగా నిర్వహిస్తున్నట్ల గ్రామాలలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రామాల్లో

బెల్ట్‌షాపులు నిర్వహించకూడదని బెల్టుషాపులు నిర్వహిస్తే మొదట రూ.5లక్షలు జరిమాన,అలాగే నిర్వహిస్తే ఆ దుకాణం లైసెన్స్ రద్దు చేస్తామని చెప్పిన,చిప్పగిరి మండలంలో ముఖ్యమంత్రి ఆదేశాలు చెల్లడం లేదని నిబంధనలకు విరుద్ధంగా షాపులు నిర్వహిస్తున్నట్లు చిప్పగిరి,నగరడోన, నేమకల్లు తదితర గ్రామాల్లో యధేచ్ఛగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చిప్పగిరిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వైన్‌షాపు నిర్వహిస్తారా..?లేక నిబంధనలు ఉల్లంఘించి బెల్ట్‌షాపులు నిర్వహిస్తారా..?అన్నది ప్రశ్నగానే ఉంది. సంబంధిత ఎక్సైజ్ అధికారులు చిప్పగిరిలో బెల్ట్‌షాపులను నివారించాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

సద్వినియోగం చేసుకునేలా చూడండి

– రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ

ఆదోనిలీగల్, నవంబర్02, ప్రభాతవార్త; డిశంబర్ 14వ తేదీన జరగబోయే నేషనల్ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా పోలీసులు, న్యాయవాదులు చూడాలని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఆయా పోలీస్ స్టేషన్‌లలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎన్ని కేసులు రాజీ చేయగలరన్న విషయాలపై ఆరా తీశారు. ప్రజలకు లోక్‌అదాలత్ గురించి పూర్తి అవగాహన కల్పించి కౌన్సెలింగ్ ఇచ్చి అనేక కేసులు పరిష్కరించడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని మండలంలోని జ్యూడిషియల్ ఆఫీసర్స్, సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అర్చన, మొదటి శ్రేణి అదనపు న్యాయమూర్తి సాయిలీలా సుభాష్, రెండో శ్రేణి అదనపు న్యాయమూర్తి కుమారి సాయిశ్రీవల్లి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

– ఏఓ శివశంకర్

హాలహర్వి, నవంబర్02, ప్రభాతవార్త; ఫర్టిలైజర్ షాపుల్లో ఎరువులు, పురుగుల మందులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏఓ శివశంకర్ అన్నారు. శనివారం మండలంలోని గూళ్యం గ్రామంలోని ఫర్టిలైజర్ షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపుల్లో యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగుల మందులను విక్రయించాలన్నారు. ఎరువులు, పురుగుల మందులను ఈమిషన్‌లో రైతులాధార్కఆర్డు నంబర్ నమోదు చేసి ఇవ్వాలని సూచించారు. ఎరువులు, పురుగుల మందులను కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. కర్నాటక ఎరువులు, పురుగుల మందులను, బయో మందులు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.

ప్రజాభిప్రాయం అవసరం లేదా...?

– ప్రజలంటే అంత చులకనా...– సీపీఐ ఆరోపణ

మిడుతూరు, నవంబర్02, ప్రభాతవార్త; ప్రజాభిప్రాయం అవసరం లేదా...? ప్రజలంటే అంత చులకన... ఎందుకంటే వారి గ్రామ పరిధిలో పొలాలు వాళ్ల అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేటాయించడం ప్రజలను అవమాన పరచడమేనని సీపీఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి, రమేష్‌బాబులు అన్నారు. శనివారం ఆర్డీఓ నాగజ్యోతి సోలార్ నిర్మాణానికి కేటాయించిన

పైపాలెం గట్టు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు ఆర్డీఓతో మాట్లాడుతూ మిడుతూరు మండలంలోని పైపాలెం మాసాపేట పరిసర ప్రాంతాలను మైనింగ్ హబ్‌గా ఏర్పాటు చేయాలని గతంలో ఇక్కడ శ్రీకారం చుట్టారు. అయితే ఇక్కడ సోలార్ నిర్మాణానికి పొలం కేటాయించడం ప్రజలకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు. ఎందుకంటే సోలార్ నిర్మాణం వల్ల వ్యవసాయ కూలీలకు, నిరుద్యోగులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. అయితే ఇక్కడ మైనింగ్ హబ్‌తో పాటు మైనింగ్ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగకరమన్నారు. సోలార్ నిర్మాణాన్ని ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం అన్యాయమని వారన్నారు. ప్రజలతో చర్చించకుండా వారి అభిప్రాయం తీసుకోకుండా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే త్వరలో ప్రజా ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓకు సీపీఐ నాయకులు వినతి పత్రం అందజేశశరు.

గట్టును పరిశీలించిన ఆర్డీఓ..

– మాకు న్యాయం చేయండి... గ్రామస్తుల విజ్ఞప్తి

మిడుతూరు, నవంబర్02, ప్రభాతవార్త; మండలంలోని పైపాఎం గట్టు పరిసర ప్రాంతాలను ఆర్డీఓ నాగజ్యోతి పరిశీలించారు. ఈ ప్రాంతంలో కొద్ది రోజులుగా సోలార్ విద్యుత్ నిర్మాణానికి పనులు మొదలయ్యాయి. అయితే పైపాలెం గ్రామస్తులు జరుగుతున్న సోలార్ పనులను అడ్డుకునిఅభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆర్డీఓ శనివారం గట్టు ప్రాంతాన్ని పరిశీలించారు. అంతకముందు

మిడుతూరు తహసీల్దార్ కార్యాలయంలో నాగలూటి గ్రామ సచివాలయంలో సోలార్‌కు కేటాయించిన భూముల వివరాలను పరిశీలించారు. అనంతరం అక్కడి నుంచి గట్టు ప్రాంతానికి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మా గ్రామ పరిధిలో గ్రామసభ ఏర్పాటు చేసి సోలార్ నిర్మాణం చేపడతామని గతంలో అధికారులు హామీ ఇచ్చి మాట తప్పారని, ఇవేవీ పట్టించుకోకుండా సోలార్ పనులు మొదలు పెట్టడం అన్యాయమని పైపాలెం గ్రామస్తులు ఆర్డీఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతంలో సోలార్ ఏర్పడడం వల్ల పశువులకు, జీవాలకు గ్రాసం కొరత ఏర్పడుతుందని, పొలాలకు ఇతర వనరులకు ఇబ్బందికరంగా ఉంటుందని, ఇవేమీ మాతో సంప్రదించకుండా ఏక నిర్ణయంతో సోలార్ పనులు మొదలు పెట్టడం అన్యాయమని గ్రామస్తులు అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వచ్చే పనులు చేయాలే కానీ ఇలా ప్రజలకు నష్టం కలిగిస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పద్ధతి కాదన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ వల్ల ఉన్న మాకు చెందిన కొద్దిపాటి పొలం కూడా నష్టపోతున్నామని సోలార్ నుంచి మాకు ఎలాంటి ఉపయోగం లేదని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈంతో ఆర్డీఓ మాట్లాడుతూమీ అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృస్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, పైపాలెం గ్రామపెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

రబీసీజన్‌కు 140క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మంజూరు..

– రైతులు తమ పంటలకు భీమా చేయించుకోవాలి : ఏఓ వరప్రసాద్

పెద్దకడుబూరు,నవంబరు 2,ప్రభాతవార్త

రబీ 2024సీజన్‌కు సంబంధించి పెద్దకడుబూరు మండలానికి 140క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మంజూరైనట్లు మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కె6రకం వేరుశనగ విత్తనాలు క్వింటం మార్కెట్ ధర రూ.9600లు ఉండగా రూ.3840లు సబ్సీడీ పోగా రైతు వాటా కింద రూ.5600లకు క్వింటం వేరుశనగ విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని రైతుసేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ రబీ సీజన్ పంటల భీమాకొరకు రైతులు ప్రీమియం డబ్బులు చెల్లించాలని తెలిపారు. భీమా పథకం కింద అర్హత పొందడానికి శనగకు ఎకరాకు రూ.420,వరికి రూ.630,జొన్నకు రూ.297,వేరుశనగకు రూ.480,ఉల్లికి రూ.1350లు చెల్లిస్తే ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం వర్తిస్తుందన్నారు. టమోటా ఎకరాకు రూ.1500లు చెల్లిస్తే వాతావరణ ఆధారిత భీమా కింద అర్హులవుతారని రుణాలు తీసుకునే రైతులకు బ్యాంకులే ప్రీమియం చెల్లిస్తాయని స్వచ్ఛంధంగా నమోదు చేయాలనుకున్నవారు బ్యాంకులు లేదా కామన్ సర్వీస్ కేంద్రాల్లో డిసెంబరు 31వ తేదీలోపు ప్రీమియం చెల్లించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ పంపిణీ

:– మున్సిపల్ విద్యార్థుల ప్రతిభకు పదును

ఆదోని,నవంబరు 2,ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య పట్టణ శాఖ అధ్యక్షుడు అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అలీం సిద్ధిఖీ,మల్లికార్జునలచే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సిద్ధిఖీ మాట్లాడుతూ మున్సిపల్ విద్యార్థులకు యంటిఎఫ్ నాయకత్వం అందిస్తున్న సేవలను కొనియాడారు. నాలుగేళ్ల పాటు యేడాదికి పన్నెండు వేలు చొప్పున స్కాలర్‌షిప్ పొందేందుకు, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వడానికి ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని సీనియర్ ఉపాధ్యాయులు సుధాకర్ అన్నారు. మున్సిపల్ విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలలోని విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండ ఫలితాలు సాధిస్తున్నారని వారి ప్రతిభకు మున్సిపల్ ఉపాధ్యాయులు మరింత పదును పెడుతున్నారని అందులో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ శాఖ అధ్యక్షులు అనిల్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్,ఇతర నాయకులు కోటన్న,నూర్ ఉల్‌హక్,బడుగు బసవరాజు,జంగం బసవరాజు,ఆనంద్, చంద్రశేఖర్‌శర్మ, చంద్రమౌళి,రమేష్‌రావు,ప్రతాప్‌రెడ్డి,భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

– హాలహర్వి ఎస్ఐ చంద్ర

హాలహర్వి, నవంబర్02, ప్రభాతవార్త; సైబర నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హాలహర్వి ఎస్ఐ చంద్ర అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సైబర్ నేరాలకు గురైన బాధితురాలు గూళ్యం గ్రామానికి చెందిన నాగమణి కుటుంబ సభ్యులను విచారించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు అడిగితే ఇవ్వొద్దని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు ఇవ్వడం వల్ల సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను దోచుకుంటారన్నారు. మండలంలోని చాలా మంది సైబర్ నేరాలకు గురయ్యారని చెప్పారు. సైబర్ నేరాలపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర నేరాలకు మోస పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ చార్జీల భారం ప్రభుత్వమే భరించాలి

దేవనకొండ,నవంబరు 2,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలపై రూ.6,072కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపడాన్ని విరమించుకుని ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గిడ్డయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టిలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన దేవనకొండ సిపిఐ కార్యాలయం నందు ముఖ్యుల సమావేశం సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి విద్యుత్ నియంత్రణ మండలి డిస్కంలు ప్రతిపాదించాయని వారు తెలిపారు. ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల భారాలను ప్రజలపై మోపబోమని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు రూ.6,072కోట్ల విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజలపై వేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే విరమించుకుని ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమానికి సన్నద్ధం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు నరసింహులు,వెంకటేశ్వర్లు,ప్రజాసంఘాల నాయకులు కృష్ణ,బజారి,రాజశేఖర్,రామాంజనేయులు,వీరస్వామి,భాస్కర్,వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి గుహలకు తరలివెళ్లిన వాల్మీకి సోదరులు

తుగ్గలి,నవంబరు 2,ప్రభాతవార్త

మండల పరిధిలోని తుగ్గలి,జొన్నగిరి,రాంపల్లి,ముక్కెళ్ల,రాతన గ్రామాలలోని కొంతమంది వాల్మీకి సోదరులు ప్యాపిలి మండలం బోయవాండ్లపల్లిలో శ్రీశ్రీశ్రీ పరమపూజ్య సద్గురు వాల్మీకి ప్రసన్నానంద పూరి మహస్వామీజీ వాల్మీకి గురుపీఠం హరిహర కర్ణాటక స్వాముల వారి సమక్షంలో శ్రీశ్రీశ్రీ మహర్షి వాల్మీకి రథయాత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గుహాలను సందర్శించడం,వాల్మీకి మహర్షి రథయాత్ర,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తరలివెళ్లి స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. వాల్మీకి మహర్షి గుహల్లో వాల్మీకితో పాటు అనేక మంది మహర్షిలు గుహాలోకి వారు ఏర్పాటు చేసుకున్న నదిలో వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించి జపం,ధ్యానంవంటివి చేసుకుని అనేక గ్రంధాలను వ్రాయడం జరిగిందని,అలాగే వాల్మీకి మహర్షి అక్కడే రామాయణంలోని కొంత భాగాన్ని రాయడం జరిగిందని చరిత్ర చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు జొన్నగిరి గుంత రఘు,ఆంజనేయులు,సంఘాల కృష్ణ,రాంపురం గోవిందరాజులు,ఓబులేసు,రాంపల్లి తిరుపాల్‌నాయుడు,ముక్కెళ్ల రామచంద్ర,రాతన మైరాముడు,విఆర్ఏ శేఖర్‌తో పాటు మరింతమంది పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

దేవనకొండ,నవంబరు 2,ప్రభాతవార్త

ఈ నెల 12,13వ తేదీల్లో ఆదోనిలో జరిగే ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు, భాస్కర్,మండల నాయకులు రామ్‌చరణ్,రవి, బాలరాజు,భరత్,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామసభ ద్వారా సమస్యలు పరిష్కారం

నందికొట్కూరు,నవంబర్ 2,ప్రభాతవార్త: రైతులు తమకు సంభంధించిన భూసమస్యలను రెవెన్యూ గ్రామసభల ద్వారా పరిష్కారించుకోవచ్చునని డిప్యూటి తహసిల్దార్ జె.సత్యనారాయణ తెలిపారు. శనివారం మండల పరిదిలోని వడ్డెమాను గ్రామంలో రెవెన్యూ గ్రామ సభను నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో భూములపై ఏవైన పొరపాట్లు జరిగి ఉంటే రైతులు ఆంధోళన చెందవలసిన అవసరం లేదని దరఖాస్తులు చేసుకొంటే పరిష్కారిస్తామన్నారు. రైతులు ఈ గ్రామసభను సద్వినియోగం చేసువాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్డెమాను సర్పంచ్ రామచంద్రుడు, కోనేటమ్మపల్లి సర్పంచ్ దామోదర్‌రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు రంగన్న, ఆనంద్, శ్రీనువాసులు, స్వాములు, సర్వేయర్లు ఇంతియాజ్, ప్రవీణ్, మహేశ్వరి, రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డులో ప్రతిరోజు ఉల్లిగడ్డలు క్రయ విక్రయాలు

కర్నూలు అర్బన్, నవంబర్ 2, ప్రభాతవార్త: వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఉల్లిగడ్డలపై జరుగుతున్నటువంటి పరిస్థితులకు అనుకూలంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలపై మార్పు చేర్పులు చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్ జయలక్ష్మి తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం 4వ తేది నుండి ఉల్లిగడ్డలు, వేరుశనగకాయలు, ఆముదాలు, 5వ మంగళవారం ఉల్లిగడ్డలు, వాము, మొక్కజొన్నలు, కందులు, శనగలు, కొర్రలు, సద్దలు, పూల విత్తనాలు, మినుములు, ఎండుమిర్చి, సోయాబిన్, 6వ తేది బుధవారం ఉల్లిగడ్డలు, వేరుశనగకాయలు, ఆముదాలు, 7వ తేది గురువారం ఉల్లిగడ్డలు, వేరుశనగకాయలు, ఆముదాలు, 8న శుక్రవారం ఉల్లిగడ్డలు, వాము, కందులు, మొక్కజొన్న, కందులు, శనగలు, కొర్రలు, సద్దలు, పూల విత్తనాలు, మినుములు, ఎండు మిర్చి, 9న శనివారం ఉల్లిగడ్డలు, వేరుశనగకాయలు, ఆముదాలు ఈవిధంగా మార్కెట్‌యార్డులో పంట ఉత్పత్తులను రైతులు అమ్ముకోవడానికి కమిటీ వారు నిర్ణయించారు. రైతులు ఉల్లిగడ్డలు పచ్చిసరుకును గుర్తుపెట్టుకొని ప్రతిరోజు అమ్ముకునేందుకు వీలుగా తేదిల మార్పును రైతు సోదరులు ఈవిషయాన్ని గమనించాల్సిందిగా ముఖ్యంగా రైతులు పంట ఉత్పత్తులను గ్రేడింగ్ చేసుకొని రావాల్సిందిగా, అలాగే రాత్రి 12 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌యార్డులోపలికి తీసుకురావాల్సిందిగా ఈవిధంగా చేయడం వల్ల రైతులకు మంచి ధర పలుకుతుందని, మార్కెట్ కమిటీ వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈఅవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని వారికి మంచి ధర పలికేలాగ పంటను గ్రేడింగ్ చేసి తీసుకురాగలరని తెలిపారు.

ఆలూరు అసెంబ్లీ నూతన కమిటీ ఎన్నిక

హోళగుంద, నవంబర్02, ప్రభాతవార్త: మండలంలోని ఎస్‌డీపీఐ రాష్ట్ర అధ్యక్షులు హఫీజ్ అతావుల్లాఖాన్ అధ్యక్షతన ఆలూరు అసెంబ్లీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులుగా ఎస్.అబ్దుల్ హమీద్, ఉపాధ్య క్షులుగా కె.అబ్దుల్ రహిమాన్, జనరల్ సెక్రటరీగా అబ్దుల్ సుభాన్, సెక్రటరీలుగా హఫీజ్ మరియు కలాం, ట్రెజరర్‌గా అల్లబకాష్, అసెంబ్లీ కమిటీ మెంబర్లుగా షఫి, అస్లాం, రహంతుల్లా, బాషా, మెహఫూజ్, బక్సీ, వాజీద్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌డీపీఐ రాష్ట్ర అధ్యక్షులు హఫీజ్ అతావుల్లాఖాన్ పాల్గొనడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ అబ్దుల్ ఘని, కర్నూలు జిల్లా అధ్యక్షులు హఫీజ్ అబ్దుల్ షుకూర్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నరన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌డీపీఐ పార్టీ 14 రాష్ట్రాల్లో పనిచేస్తున్న జాతీయ పార్టీ అన్నారు. ఈ పార్టీకి కుల,మతాలకు అతీతంగా అందరిని రాజకీయంగా ముందుకు నడిపించడానికి పనిచేస్తుందన్నారు. ఈ పార్టీ యొక్క నినాదం ఆకలి నుండి స్వేచ్ఛ, భయం నుండి స్వేచ్ఛ అనే నినాదంతో దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ ఎస్‌డీపీఐ పార్టీ అన్నారు. దేశంలో అణగారిన వర్గాలైన దళితులు, మైనార్టీలు, ఆదివాసీల గొంతుకగా ఈ పార్టీ ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రత్యామ్నాయ పార్టీగా ఈ పార్టీ నిలుస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క ఎస్‌డీపీఐ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని వారు పేర్కొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

పత్తికొండ,నవంబరు 2,ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో ఉన్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల కుటుంబాలను మెరుగుపరిచే విధంగా స్వర్ణకారులకు ప్రత్యే క కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని హామీ ప్రకారం స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కె హరికృష్ణ ఆచారి,అఖిల భారత విశ్వకర్మ అధ్యక్షుడు,బిసి సంఘం అధ్యక్షుడు దేవపూజ ధనుంజయ ఆచారిలు సిఎం చంద్రబాబునాయుడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల కులస్తులైన వారినే కార్పొరేషన్ చైర్మన్,డైరెక్టర్లుగా నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లా మంత్రి టిజీ భరత్‌ను శనివారం కలిసి సమస్యలపై వివరించి విశ్వకర్మలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది బ్రహ్మం ఆచారిఇ,పోతులూయ్య ఆచారి,బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పట్టుదలుంటే ఎదైన సాధ్యం

గూడూరు,నవంబర్ 2, ప్రభాతవార్త ః విద్యార్థులకు చిన్న తనం నుంచే పట్టుదలుంటే ఎదైన సాధించ వచ్చని గూడూరు తాహశీల్దార్ రామాంజినేయులు అన్నారు. శనివారం గూడూరు పట్టణంలో ఎస్ఎస్ డిగ్రీ కళాశాలల్లో ఫ్రేసర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా క్రమ శిక్షణ ఎంతో అవసరమన్నారు. క్రమ శిక్షణ ఉంటే జీవితంలో మంచి భవిష్యత్ మార్గాల బాటలో నడుస్తారన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్‌కు పునాదులన్నారు. తల్లిదండ్రులను,గురువులను గౌరవిస్తేనే విద్యార్థులు అనుకున్నది సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్,కరస్పాండెంట్ వెంకటరమణ,కళాశాల వైస్ చైర్మన్ ఈశ్వరయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎల్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దుతాం : మంత్రి ఫరూక్

: ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాం
: రూ 4.57కోట్లు మొదటి విడతగా మంజూరు-కలెక్టరు

నంద్యాల, నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి
రాష్ట్ర ముఖ్యమంత్రి దృఢ సంకల్పముతో చేపట్టిన మిషన్ పాట్ హోల్ ప్రీ ఎపితో జిల్లాను గుంతలు లేని రోడ్డుగా తయారు చేస్తామని రాష్ట్ర న్యాయ శాఖమంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు.శనివారము నంద్యాల పట్టణంలోని సంజీవనగరు గేటు వద్ద మిషన్ పాట్ హోల్ ప్రీ ఎపి కార్యక్రమమును లాంచనంగా కలెక్టరు రాజకుమారితో కలిపి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవానా సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు లేని రహదారుల నిర్మాణానికి శ్రీకారము చుట్టారన్నారు. ఇందులో భాగంగనే నంద్యాల పట్టణంలోని సంజీవ నగరు గేటు వద్ద శ్రీనివాస నగర్ జంక్షన్ వరకు గుంతలు దూచ్చే కార్యక్రమానిఇన్న చేట్టామన్నారు. అదిక టాపిక్ ఉన్న ఈ జంక్షన్‌లో సిమెంటు రోడ్డు నిర్మానానికి ఇంజనీరింగ్ అదికారులు డిజైన్ చేసి ఇచ్చారని వచ్చే బడ్జెట్లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు నిదులు మంజూరు చేయించకుని ప్రారంబిండము జరుగుతుందన్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కూడా మన జిల్లా వాసి అయిందున రోడ్ల అబివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరము ఉందన్నారు జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో కూడా స్థానిక శాసన సభ్యులు అదికారులు ఈకార్యక్రమంలో పాల్గొని గుంతలు లేని రహదారుల కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్నారని చెప్పారు. జిల్లాలోని అర్‌అండ్‌బి రహదారుల్లోని గంతలు పూడ్చేందుకు ప్రభుత్వం రూ 4.57 కోట్ల రూపాయలు మొదటి విడతగా మంజూరు చేసిందన్నారు. వచ్చేఏడాది జనవరి 15వ తేది లోపు యుద్ధ ప్రతిపదికన పనులు చేపట్టి పూర్తి చేయడము జరుగుతుందన్నారు. కలెక్టరు రాజకుమారి మట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 369కిలో రహదారిలో గుంతలు పూడ్చేందు కుగాను మొదటి విడతగా ప్రభుత్వం రూ 4.57 కోట్ల రూపాయలు మంజూరు చేసిందనా ంనరు., సంక్రాంతి పండుగ లోపు రహదారుల్లోని అన్ని గుంతలు పూడ్యే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వలక్ష్యంగా

నిర్దేశించిందన్నారు రాబోవు రోజుల్లో ఇంకా నిదులు మంజూరులు వస్తాయన్నారు.దీనితో పాటు పంచాయతీరాజ్ మున్సుపల రోడ్ల పనులు కూడా మంజూరు కావల్సి ఉంద న్నారు. జిలా ్లలోని అన్ని నియోజక వర్గాల్లో ఈకార్య క్రమంపై పర్యవేక్షిస్తూ జిల్లా వ్యాప్తంగా గుంతుల మయం లేని రోడ్లను తీర్చిదిద్దుకోవడము జరుగుతుందన్నారు అర్‌అండ్‌బి రహదారులను గుంతలు లేని రహదారులుగా చేసేందుకు జిల్లా యంత్రాంగము కీసి చేస్తుందన్నారు. అర్‌అండ్‌బి ఎస్ఈ శ్రీదరరెడ్డి తదితర ఇంజనీరింగ్ అదికారులు మున్సుపల్ అదికారులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షిగా నిలిచారు : డోన్ ఎమ్మెల్యే కోట్ల

ప్యాపిలి నవంబరు2 ప్రభాతవార్త:
వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి మహర్షిగా నిలిచారని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, గుంతకల్లు ఎమ్మెల్యే మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంలు అన్నారు. మండల పరిధిలోని బోయవాండ్లపల్లె సమీపంలో శనివారం ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనోపాధిక కోసం చోరునిగా మారినప్పటికి మారు ్ చెందిన మహర్షిగా మారి లోకానికి ఆదర్శవంతమైన రామాయణాన్ని రచించారని పేర్కొన్నారు. బోయవాండ్లపల్లె ప్రాంతంలో వాల్మీకి మహర్షిలో తపస్సు చేసినట్లు తెలిపారు. గతంలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేవారని, ఇప్పుడు వాల్మీకులను బలహీన వర్గాలుగా గుర్తించి దృవీకరణపత్రాలను జారీ చేస్తున్నారని వివరించారు. గతంలో మాదిరిగానే వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని వాల్మీకి, బోయలు ఉద్యమాలు చేస్తున్నారని తెలిపారు. పాలకులతో మాట్లాడి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడానికి కృషి చేస్తామన్నారు. వాల్మీకులు ఐకమత్యంగా కలిసిమెలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. వాల్మీకులు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సూపర్‌సిక్స్ పథకాలను అర్హులైన వారందరికి అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ

కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, కర్నాటక స్వామిజి, రుద్రపాణిగౌడు, వై.నాగేశ్వరరావుయాదవ్, మాజీ ఎమ్పీపి సరస్వతి, టి.శ్రీనివాసులు, వలసల రామక్రిష్ణ, ఈశ్వరయ్య, కుబేరస్వామి, లింగన్న, డాక్టరు భవానిప్రసాద్, కంబయ్య, కంబగిరిస్వామి, కుమార్‌రాముడు, శ్రీరాములు, లక్ష్మిరంగయ్య, బాలు, రాజు, రంగస్వామి, నాగేశ్వరరావు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాస పూజలు ప్రారంభం

– దుర్గా భోగేశ్వరంలో ఆకాశ దీపారోహణ
గడివేముల,
నవంబర్02, ప్రభాతవార్త;



గడివేముల మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరంలో శనివారం నాడు ఆకాశ దీపారోహణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ దుర్గా సమేత భోగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో కార్యనిర్వహ ణాధికారి ఎల్.రామానుజన్‌శర్మ, ఆలయ అర్చకులు శ్యాంసుందర్ శర్మలు ఆకాశ దీపారోహణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయఅర్చకులు శ్యాంసుందర్శర్మ మాట్లాడుతూ ఆకాశ దీపారోహణ కార్యక్రమంతో దుర్గా భోగేశ్వరంలో కార్తీకమాస పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. కార్తీక మాసం సందర్భంగా దుర్గాభోగేశ్వర ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. కార్తిక సోమవారాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 15వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి కళ్యాణ మమోత్సవం నిర్వహిస్తున్నామని, భక్తులు విశేసంగా పాల్గొనాలన్నారు. స్వామివారి కళ్యానాన్ని తిలకించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎల్.రామానుజన్శర్మ, ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, సిబ్బంది రమణ పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

–రైతు సంఘం అధ్యక్షునిగా సూర్యనారాయణ ఎన్నిక
–ఉపాధ్యక్షుడిగా మిద్దె రెహమాన్ : ఎమ్మెల్యే బుడ్డా

వెలుగోడు, నవంబర్ 2, ప్రభాతవార్తః వెలుగోడు పట్టణ రైతుల సమస్యల పరిష్కారం కోసం వారి పంటలు కాపాడటానికి కృషిచేయాలని రైతు సంఘం అధ్యక్షుడు సూర ్యనారాయణని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశించారు. శనివారం నూతనంగా ఎన్నికైన రైతు సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు చెలిమిళ్ళ సూర్యనారాయణ, మిద్దె రెహమాన్‌లు వెలుగోడు రైతు లతో కలిసి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం సమర్పించి శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కాట రుసుం సవాలు కూడ రైతు సోదరుల సమక్షంలో నిర్వహించామన్నారు. రూ.26 లక్షల 70 వేల పాట పాడిన తెలుగు శ్రీను కాట రుసుంను దక్కించుకున్నారు. కాట రుసుం సొమ్ముతో రైతుల పొలాలకు రస్తాలు, సాగునీటి నిర్వహణ కోసం ఖర్చు చేస్తామన్నారు. ఎమ్మెలే ్య బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశానుసారం రైతు సమస్యలు పరిష్కరించడానికి రైతులతో కలిసి కృషిచేస్తా్తమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, మాజీ రైతు సంఘం అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, అబ్దుల్లా బేగ్, లాలం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరంలో కార్తీక శోభ

కొత్తపల్లి, నవంబర్ 2,
ప్రభాతవార్తః

సప్తనదుల సంగమేశ్వరంలో పెరిగిన భక్తుల తాకిడితో శనివారం కార్తీక శోభ నెలకొంది. శనివారం నుండి కార్తీకమాసం ప్రారంభం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సప్తనదుల్లో స్నానాలు అచరించి, సంగమేశ్వరునికి ప్రతే ్యక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు.

కార్తికమాసం విధుల్లో అప్రమత్తంగా ఉండాలి : డిఎస్పి

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్02,ప్రభాతవార్త
శ్రీశైలక్షేత్రంలో కార్తిక మాసంకు వచ్చిన బందోబస్తు పోలిసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ సిబ్బందికి సూచనలు చేఆరు.శనివారంనాడు ఓకటవ పట్టణ పోలిస్ ఠాణాలో 300 మంది సిబ్బంది పోలిసులు నిర్వహించాల్సిన భాధ్యతలు తెలిపారు.అదే విదంగా ట్రాపిక్ నియంత్రణ,పాతళగంగ వద్ద భక్తుల స్నానాల వద్ద అప్రమత్తత,భక్తులకు మర్యాదపూర్వకంగా మెలగడం,దేవదాయ ధర్మదాయ చట్టంను అనుసరిస్తూ విధుల్లో కొనసాగడం,తదితర వంటివాటిపై సిబ్బందికి మెలుకువలను తెలియజేసారు. శ్రీశైలం ఓటవ పట్టణ సర్కిల్ ఇన్స్పేక్టర్ జి.ప్రసాదరావు,సబ్‌ఇన్స్పేక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మహిళలు మృతి

నందవరం, నవంబర్ 2.
ప్రభాతవార్తః
ధర్మవరం గ్రామం దగ్గ ర శనివారం సాయంత్రం 6 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతిచెందారు. ఎమ్మిగనూరు రూరల్ సిఐ విక్రమ్ సింగ్, నందవరం ఎస్ఐ వి శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు మంత్రాలయం గ్రామానికి చెందిన బాష, అతని భార్య బిబి (32), అతని పిల్లలు నాజియా, ఖాజావలి నలుగురు కలిసి నిన్నటి దినం అమవాస్య కావడంతో సుల్తానాపురం దర్గా వద్ద నిద్రచేసి తమ ఆటో ఏపీ 21టిజడ్2165 ఉదయం ఐదు గంటల సమయంలో అక్కడి నుండి మంత్రాలయం గ్రామానికి బయలుదేరారు. అదేసమయంలో హాలహర్వి గ్రామానికి చెందిన వీర నాగమ్మ(62) గౌరమ్మలు (45), నందవరం బీరప్ప స్వామి దేవాయాలనికి అమవాస్య నిద్రచేసి

సొంత గ్రామానికి బయలుదేరారు. నందరం ముగతి క్రాస్ వద్దకు చేరుకున్న గని బాష ఆటోలో ఎక్కి హాలహర్వికి పయనించారు. మార్గమధ్యలో ధర్మాపురం గ్రామం వద్ద ఉదయం 6 గంటల సమయంలో ఎమ్మిగనూరు నుండి మంత్రాలయం వెళ్తున్న కారు కెఏ05ఏఎం4196 డ్రైవర్ అతివేగంగా వచ్చి ముందు వెళ్తునటువంటి ఆటోను ఓవర్‌టేక్ చేయబోయి వెనుక ఢీకొట్టింది. ఆటో అదుపు తప్పి ఆటోలో కూర్చునటువంటి హాలహర్వి గ్రామానికి చెందినటువంటి కురువ వీరనాగమ్మ అక్కడే చనిపోయింది. గాయాలైటువంటి ఆటో డ్రైవర్ భార్య బిబిని ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. బిబి తలకు బలమైన గాయం కావడంతో హాస్పిటల్‌లో కొలుకోలేక చనిపోయింది.హాలహర్వి గ్రామానికి చెందిన కురువ గౌరమ్మకు సీరియస్‌గా ఉండడంతో కర్నూలు హాస్పిటల్‌కు తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయారు. ఆటోలో ప్రయాణించిన ముగ్గురు చనిపోగా డ్రైవర్ గని బాషకు అతని పిల్లలు నాజియా, ఖాజావలి స్వల్పగాయాలతో బయటపడ్డారు. చనిపోయిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆటో డ్రైవర్ గనిబాష ఇచ్చిన సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ నం.152/2024, 152(ఏ), 106 ఆఫ్ బి ఎన్ఎస్ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్02,
ప్రభాతవార్త

కార్తికమాసం సందర ్భంగా శనివారం నాడు సాయంత్రం ఆలయ ప్రాంగణం లో ఆకాశదీపం వెలిగించబడింది.కాగా కార్తికమాసం ముగింపు వరకు కూడా ప్రతిరోజు ఈ దీపాన్ని వెలిగించడం జరుగుతుంది. ఆలయప్రధాన ధ్వజ స్థంభానికి పై భాగమున ఈ ఆకాశదీపం నెలకొల్పబడుతుంది.అదే విధంగా ప్రతిరరోజు కూడా ధ్వజస్థంభం వద్ద ఈ ఆకాశదీపం వెలిగించడం జరుగుతుంది. కాగా ఈ సాయంత్రం ఈ ఆకాశదీప ప్రజ్వలనకు ముందుగా అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది.అనంతరం దీపప్రజ్వలన,దీపారాధన జరిపించబడుతుంది.ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా,చూసినా సకల పాపాలు నశించి అనంతపుణ్యం కలుగుతుందని,వ్యాదులు తొలగి ఆయురారోగ్యాలు చేకురుతాయని చెప్పబడింది.

రహదారుల మరమ్మతులకు భూమిపూజ..

–హాజరైన టీడీపి ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..

కోసిగి, నవంబరు 2, ప్రభాతవార్త
శిధిలావస్తుకు చేరుకున్న రహదారుల మరమ్మత్తులకు సంబందించి మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి శనివారంకోసిగిలో భూమిపూజ చేసారు..కోసిగి నుండి పెద్దతుంబళం వరకు ఉన్న ప్రధాన రహదారి మరమ్మత్తులకు సంబందించి రాఘవేంద్రరెడ్డి కోసిగిమండల టీడీపీ, జనసేన, బిజేపి నాయకులతో కలసి మరమ్మత్తులకు సంబందించిన పనులను ప్రారంభించారు..రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాష్ట్రంలో పూర్తిగా ధ్వంసమైన రాష్ట్ర రహదారులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ మరమ్మత్తులకు సీఎం శ్రీకారం చుట్టడడం జరిగిందని రాఘవేంద్రరెడ్డి తెలిపారు.. ముఖ్యంగా రోడ్డుబాగుంటేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, ఒకవైపు రహదారుల మరమ్మత్తులు చేస్తునే పల్లెల్లో సీసీ రోడ్డు నిర్మాణంచేపట్టడం జరుగుతుందని తెలిపారు..ఇక ఈ రహదారుల మరమ్మతుల నిమిత్తం నియోజకవర్గానికి సుమారు రూ.2 కోట్లతో పనులుచేపడుతున్నట్లు తెలిపారు..మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో ఉంటున్న రహదారులన్నీ ధ్వంసమయ్యాయనివీటిని మరమ్మత్తులు చేసి వాహనాలు సులభంగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. ఇందుకు సంకల్పించినరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు.. అనంతరంశిధిలావస్తుకు చేరుకున్న కోసిగి పెద్దతుంబళం రహదారి మరమ్మత్తుకు సంబందించి ప్రొక్లైనర్‌కు పూజలు నిర ్వహించారు.. భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో కోసిగి కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం

కర్నూలు అర్బన్, నవంబర్ 2, ప్రభాతవార్తః
పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి శనివారం గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల చెక్‌పోస్టులోని మెయిన్‌రోడ్డులోని గుంతలను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పూడ్చడం జరిగింది. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గుంతలమయం అయిన రోడ్లన్ని కూడ ఈకార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ మొత్తం పూడ్చడం జరుగుతుందని ఇక్కడ ప్రధాన రోడ్లు గుంతలుపడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారడమే కాకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. ఈగుంతల వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. ఆర్ అండ్ బి అధికారులతో కలిసి గుంతలు పూడ్చేకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గుంతలమయం అయిన రోడ్లను మా ప్రభుత్వం రోడ్లు బాగుచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ఆర్‌అండ్‌బి డిఈ విజయభారతీ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ముచ్చుమర్రికి భారీగా వై.సి.పి నేతలు రాక

– అదృశ్యమైన బాలిక కుటుంబానికి చెక్కు అందజేత

నందికొట్కూరు,నవంబర్ 2,ప్రభాతవార్త: నియోజకవర్గంలోని పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన చిన్నారి అత్యాచారినికి గురై అదృశ్యమై 120 రోజులు దాటిన నేటికి బాలిక జాడను కూటమి ప్రభుత్వం గుర్తించలేక పోయిందని భాధిత కుటుంబానికి అండగా నిలవాలని వైఎస్ఆర్సీపి పార్టీ అధ్యక్షుడు మాజీ సి.ఎం. వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 3వ తేదీన భారీగా వైసిపి నాయకులు ముచ్చుమర్రికి వస్తున్నట్లుగా స్తానిక నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. భాధిత కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయ చెక్కును అందజేస్తారని తెలి పారు. నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎం.పి. పోచా బ్రహ్మానందరెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఎమ్మెల్సీలు గంగుల ప్రభాకం ్‌రెడ్డి, ఇషాక్‌బాష, జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం సమన్వకర్త డా.దారా సుధీర్, పాల్గొంటారని కావున నియోజకవర్గంలోని వైసిపి జడ్పీటీసులు, ఎం.పి.పి.లు, సర్పంచ్‌లు, ఎం.పి.టి.సి. కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశించినట్లుగా స్తానిక నాయకులు తెలిపారు.

టిడిపి సభ్యత్వ నమోదు చేసుకోండి.. రూ.5లక్షల ప్రమాదభీమా పొందండి

: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో వాడవాడల సభ్యత్వ నమోదు
: కార్యకర్తల సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక పార్టీ టిడిపి
: శ్రీశైలం నియోజకవర్గ టిడిపి యువ నాయకులు శకునాల శివరామకృష్ణయాదవ్

ఆత్మకూరు,నవంబర్02,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉత్సహంగా కొనసాగించే విదంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉరకలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆత్మకూరు పట్టణంలోని గాందీపార్కు సమీపంలో టిడిపి, నియోజకవర్గ యువ నాయకులు శకునాల శివరామకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశయమని అన్నారు. వంద రూపాయాలు చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకుంటే ప్రతి క్యాకర్తకు రూ.5లక్షల ప్రమాదభీమా వర్తిస్తుందని అన్నారు. అలాగే మృతి చెందిన కార్యకర్తలకు మట్టి ఖర్చుల నిమిత్తం తక్షణమే ఆర్థిక సహాయం క్రింద రూ.10వేలు నగదు అందించనున్నట్లు తెలిపారు. దేశంలోనే కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ టిడిపి అన్ని కోనియడారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలోనే ఎన్నికలో ఇచ్చిన హామీల అమలుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రలకు ఇచ్చిన మాట నేరవేరుస్తూ నెలనెల 1వతేదిన ఇంటి దగ్గరకు వెళ్లి రూ.4వేల నుంచి రూ.6వేల వరకు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేయడం హర్శించదగ్గ విషయమన్నారు. మహిళలకు వెలుగు నింపేందుకు దీపం –2 పథకం ద్వారా సంవత్సరానికి 3 గ్యాసు సిలిండర్‌లు అందించడం మరో విశేషమని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో మిగిలిన సంక్షేమ పథకాలను త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు శకునాల తిరుపమయ్య, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కొణిదేలలో కొండచిలువ హల్‌చల్

సురక్షితంగా పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు
నందికొట్కూరుటౌన్, నవంబర్ 2,
ప్రభాతవార్త :

మండలంలోని కొణిదేల గ్రామంలో శనివారం కొండచిలువ హల్‌చల్ చేయడంతో గ్రామస్తులు భయాందోళ నకు గురయ్యారు. గ్రామానికి చెందిన షేక్‌దౌలత్ ఇంటి సమీపంలో భారీ కొండచిలువ కన్పించడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎక్కడి నుంచి వచ్చిందో జనాలు నివసించే ప్రాంతానికి చేరుకోవడంతో షేక్‌దౌలత్ రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణా కేంద్రం డిఆర్‌ఓ తాహీర్‌కు సమాచారం అందించారు. స్పందించిన డిఆర్‌ఓ స్నేక్ క్యాచర్ రాము, సహాయకుడు నాగరాజుతో సంఘటనా స్థలానికి చేరుకుని కొండచిలువను సురక్షితంగా పట్టుకున్నారు. పట్టుకున్న కొండచిలువను తీసుకెళ్లి రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణా కేంద్రంలో వదిలిపెట్టారు.

గంజహళ్లిలో ఘుతుకం..

– మతిస్థిమితంలేని మహిళపై అత్యాచార యత్నం కేసు నమోదు
గోనెగండ్ల నవంబరు, 2, ప్రభాతవార్త
మాయమైపోతున్నదమ్మ మనిషన్నవాడు అన్న ఓకవి మాటలు నిజమ వుతున్నాయి.మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో మానవత్వం మంట కలిసే ఓ ఘాతుకం జరిగింది.పుట్టకతో రెండు కాళ్లులేవు, మాటాలురావు,చెవులు వినిపించవు,అందుకు తోడు మతి స్థిమితం లేదు. ఆకలి వేస్తే అన ్నం కూడా అడగలేని స్థితిలో ఉన్న మహిళ సమయం చూసి ఇంట్లోవారే అన్నం తినిపించాలి.అటువంటి 24 ఏళ్ల వయసు ఉన్న ఓ మహిళపై ఆదే గ్రామానికి చెందిన వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన జరిగింది.ఇ సంఘటన ఒక రోజు అలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.శుక్రవారం మతిస్థిమితం లేని మహి ళ తల్లిదండ్రులు వ్యవసాయ పొలం నిమిత్తం పొలం పనుల నిమిత్తం వెలుతూ మతిస్థిమితం లేని తన పెద్ద కుతూరుకు సమయంకు అన్న తినిపించేందుకు గాను తన చిన్న కూతురు రాధికను ఇంటి దగ్గర ఉంచి పోలంకు వెళ్లారు.మతిస్థిమితం లేని ఆ మహిళ ఆరుబయట బాత్‌రూం దగ్గర కూర్చొని ఉండటాన్ని ఆదే గ్రామానికి చెందిన బోయ రాముడు అనే వ్యక్తి చూశాడు.వీధిలో ఎవ్వరు లేక పోవడంతో మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారయత్నం చేశాడు.మతిలేని ఆ మహిళ అరవడంతో ఇంట్లో ఉన్న చెల్లలు రాధిక భయటకు రావడం కేకలు వేయడంతో బోయ రాముడు రాధిక ను బెదించాడు.ఈ విషయం ఎవరికైన చెప్పావంటే చంపేస్తానని బెదిరించి పారిపోయా డు.ఈ విషయం బాధితురాలి చెల్లి తన తల్లిదండ్రులకు తెలపడం ఆనోటా ఈనోటా గ్రామంలోని అందరికి తెలిసింది.బాధితురాలి తల్లి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

ఘనంగా గుడికల్ సద్గురు హుసేన్‌పీరాస్వాముల ఆరాధన

– పట్టణ పురవీధుల్లో స్వామి వారి గంధం ఊరేగింపు..

వెల్దుర్తి, నవంబర్2, ప్రభాతవార్త
వెల్దుర్తి పట్టణంలోని అల్లీపీరాసా ్వముల భజనమందిరంలో గురువారం శ్రీ గుడికల్ సద్గురు హుసేన్‌పీరా స్వాముల ఆరాధన మహోత్సవం అశేషభక్తజనులతో మొదల య్యింది. ఈ సందర్భంగా పీఠాధిపతులు సద్గురు గాజహుసేన్ పీరాస్వాములు అధ్యక్షతన శ్రీ హమీద్‌హుస్సేన్, గురుకుల సేవకులు, కార్యవర్గ సభ్యులు,వేలాదిగా భక్తులు తరలి రాగా గంధంను పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అదేవిధంగా శుక్రవారం ఆరాధన మహోత్సవం సద్గురు గాజహుసేన్ పీరాస్వాములచే నిర్వహిం చారు.భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్ర